# పంగిడిగూడెంలో సంత మార్కెట్ పునః ప్రారంభం

**దెందులూరు జూన్ 19 నవభూమి** ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం గ్రామపంచాయతీ లో గల సంత మార్కెట్ గత కొన్ని సంవత్సరాలుగా మూతబడి ఉండటం రైతులు వినియోగదారులు చాలా అవస్థలు పడుతున్నారు.

ఈ విషయాన్ని గమనించిన పంగిడి గూడెం సెక్రటరీగా పని చేస్తున్న చల్లబోయిన దుర్గాప్రసాద్ గురువారం మళ్లీ పునః ప్రారంభించారు. సంత మార్కెట్ మూతబడి ఉండటం కారణం చేత అనేకమంది చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకుని ప్రతి గురువారం ఈ సంత మార్కెట్ లో ప్రజలకు కావలసిన అన్ని రకాల కాయగూరలతో పాటు నిత్యవసర సరుకులు అమ్ముకునేలా కొన్ని షాపులను పెట్టించి ప్రజల మన్ననలను పొందుచున్నారు.

ఈ సంత మార్కెట్ ఎప్పటినుంచో ఉన్న కరోనా టైములో ఈ సంత మార్కెట్ మూతబడింది అప్పటినుండి ఈ సంత మార్కెట్ కి ఏ షాపు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మళ్లీ ఈ సంత మార్కెట్ పంగిడిగూడెం సెక్రటరీ చల్లబోయిన దుర్గాప్రసాద్ చేతులు మీదగా ప్రారంభించడం సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# గోపన్నపాలెం హైస్కూల్లో విద్యార్థులకు యూనిఫామ్ పుస్తకాలు పంపిణీ

### పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షుడు మిల్లు బాబు







**దెందులూరు జూన్ 19 నవ భూమి** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విద్యార్థులు అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుందని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. గురువారం దెందులూరు మండలం గోపన పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ హెచ్ఎం మరీదు మనోహర్ ,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింత సుబ్బారావు, టిడిపి నేత మారగాని సత్యనారాయణ, బజారు గణేష్, ఏనుగు కేబుల్ శీను, తెలుగు యువత నేత బొర్రా చందు, సాగునీటి వినియోగాదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము, మాజీ ఎంపీటీసీ భవాని ప్రసాద్, నాయకులతో కలిసి విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను విద్యార్థులకు మండల అధ్యక్షులు మిల్లు బాబు అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు, తోట రామకృష్ణ పూజారి శ్రీనివాసరావు, పలువురు నాయకులు ఉన్నారు దెందులూరు మండలం గోపన్నపాలెం స్కూల్ లో విద్యార్థుల కు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్స్ (పాఠ్యపుస్తకాలు) పంపిణీ చేసిన దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు గారు.. మరియు కూటమి నాయకులు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

### దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

### ఆశాభావం వ్యక్తం చేసిన డిసిసి అధ్యక్షులు సైదా







**ఒంగోలు, జూన్ 19 (నవ భూమి)** దేశానికి కాబోయే ప్రధానిగా రాహుల్ గాంధీ అవతరిస్తారని ప్రగాఢ నమ్మకంతో, ఆయన 55వ జన్మదినోత్సవ వేడుకలు ఒంగోలు పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేతృత్వం వహించారు.వేడుకల్లో భాగంగా రాహుల్ గాంధీ ఫోటోకు పూలమాల వేసి, కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన షేక్ సైదా, "రాహుల్ గాంధీ ఒక మహోన్నత వ్యక్తిత్వం గల నాయకుడు. రాగద్వేషాలకు తావివ్వకుండా, దేశ ప్రజలంతా సోదర భావంతో జీవించాలన్న గొప్ప ఆశయంతో పనిచేస్తున్నారు," అని తెలిపారు.ఇటీవల "భారత్ జోడో యాత్ర" పేరుతో 3456 కిలోమీటర్ల మేర దేశాన్ని పాదయాత్రగా చుట్టి, ప్రజలలో భరోసా కలిగించారని గుర్తు చేశారు. "అనేక ఆటుపోట్లు, అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ, ప్రజల పక్షాన నిలబడి పోరాడిన నాయకుడు రాహుల్ గాంధీ మాత్రమే," అని పేర్కొన్నారు."2029 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన ప్రధానమంత్రిగా దేశాన్ని నడిపించడమే నిశ్చితం," అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు ఎం. జాబ్, షేక్ రవూఫ్, కేకేసి రాష్ట్ర కార్యదర్శి సుధీర్ వర్మ, నాయకులు శివ, శేఖర్, బలరాం, అంకబాబు పాల్గొన్నారు.

# మాడుగులలో ఘనంగా ఎమ్మెల్యే బండారు జన్మదిన వేడుకలు



**మాడుగుల జూన్ 20 నవభూమి** మాడుగుల : నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో నియోజక వర్గం శాసన సభ్యులు శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోద కొండమ్మ అమ్మవారి ఆలయం లో ఎమ్మెల్యే పేరు మీద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యే విజయం తరువాత ఎమ్మెల్యే ఆధ్వర్యం లో నియోజక వర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేశారు.నియోజక వర్గం లోని సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇన్చార్జి పుప్పాల రమేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు విషజ్వరాల పట్ల

# అప్రమత్తంగా జాగ్రత్తలు తీసుకోవాలి




**దెందులూరు జూన్ 19 నవభూమి** ప్రజలు చలి జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని చలితో కూడుకున్న జ్వరం మలేరియా కావచ్చుని అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని మలేరియా జ్వరాలు వర్షాకాలంలో ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు మలేరియా జ్వరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు మలేరియా నివారణ మసోస్తవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏలూరు టైటాస్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం టైటాస్ నగర్ లో ప్రజలకు మలేరియా జ్వరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్త పట్ల అవగాహన కల్పిస్తూ మనకి ఎక్కువగా హాని చేసే దోమలు మన గృహాలు గృహ పరిసరాలు ఉండే మంచినీటి నిలవ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పరచుకుని అక్కడే వృద్ధి చెంది డెంగ్యూ దోమ పగటిపూట, మలేరియా దోమ రాత్రిపూట కుట్టి మనకు అనేకమైన అంటరాగాలు అంటించే చిన్న కీటకమని దోమల నిర్మూలన మనతోనే సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాన్ని కడిగి మూతలు పెట్టుకోవాలని ముఖ్యంగా డ్రమ్ములు నీళ్ల తొటలు కొబ్బరి బొండాలు ఫ్లవర్ వాసులు పూల కుండీలు ఫ్రిడ్జ్ వెనక బాక్స్ ఎయిర్ కూలర్స్ రుబ్బురోలు వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు ఎక్కువ రోజులు వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని , జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశా కార్యకర్తను ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని ఆరతి కేంద్రాల్లో డెంగు మలేరియా పరీక్షలు ఉచితంగా చేస్తారని చూసించారు అనంతరం ర్యాలీ నిర్వహించి "మలేరియా అంతం మనతోనే ", దోమల నిర్మూలన మనందరి బాధ్యత ", ఫ్రైడే డ్రై డే " మొదలగు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దొరసానమ్మ ఆధ్వర్యంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తల సుహేనా, వెంకటలక్ష్మి ఆశా కార్యకర్తలు వెంకట దుర్గ, విజయమ్మ, బేబీ సరోజినీ తదితరులు పాల్గొన్నారు

## ఖరీఫ్‌లో అధిక దిగుబడులుఇచ్చే వంగడాలతో

# వరి సాగును లాభదాయకంగా మార్చాలి

- సాగునీరు సక్రమంగా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం. జూన్ 19. (నవభూమి ప్రతినిధి)** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కోనసీమ డెల్టా రైతాంగా నికి మేలు జాతి వరి వంగడాలు, సాగుకు పుష్కలంగా సాగునీరు అందిస్తూ ఎటువంటి అసౌకర్యం లేకుండా డ్రైనేజీ, జల వనరులు, వ్యవసాయ శాఖల అధికారులు జవాబు దారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జల వనరులు డ్రైనేజీ వ్యవ సాయ శాఖ అధికారుల తో సమావేశం నిర్వహించారు ఖరీఫ్ సన్నద్ధత నారుమల్లు ఏర్పాటు సాగునీరు సరఫరా అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే, పంట నిలబడీ ఉండే 1318 వరి వంగడాలను అందిస్తూ సాగును లాభదాయకంగా మార్చాలని ఆదేశించారు. జలవనరుల ఇంజనీర్లు నారు మల్లు శ్రీ వరి సాగుకు కాలువ ల చిట్ట చివరి ఆయకట్టు వరకు సమృద్ధిగా సాగు నీరు సరఫరా చేసి రైతాంగానికి అండగా భరోసాగా నిలవాల న్నారు. డ్రైనేజీ ఇంజనీర్లు రైతులు తమ పంట సాగు క్షేత్రాలలో మురికి నీటి నిల్వ లేకుండా చర్యలు గైకొనాలని ఆదేశించారు అభ్యుదయ రైతుల సహ కారంతో అనుసం ధానంతో కాలువలు డ్రైనేజీ గట్లపై సుమారు నాలుగు అడుగుల వెడ ల్పుతో కూరగాయల సాగును ప్రోత్సహించాల న్నారు. ప్రకృతి సేంద్రియ విధానాలపై రైతాంగం దృష్టి సారించేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా ఖరీఫ్ సాగులో ఉన్న ఇబ్బందులపై అందిన ఫిర్యాదులను ఎప్పటిక ప్పుడు పరిష్కరించాలని పరిష్కారం కానీ పెద్ద తరహా ఫిర్యాదులను జిల్లా స్థాయికి తీసుకు రావాలన్నారు. జూలై 15 నాటికి గోదావరి వరదకు సంబంధించి చేపట్టిన మర మ్మతు పనులను పూర్తి చేయడంతో పాటు వరద సహాయక చర్యలకు సమాయత్తం కావాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో సేంద్రీయ ఉత్ప త్తులకు మంచి డిమాండ్ ఉందని ఆ దిశగా ప్రకృతి సేంద్రి య వ్యవసాయ సాగును ప్రోత్సహిస్తూ వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చాలన్నారు. కాలువ లలో డ్రైనేజీలలో గుర్రపు డెక్క తదితర పూడిక తీత పనులను వేగవంతం చేస్తూ రైతులకు సాగులో అన్ని విధాల తోడ్పాటు నందించి అండగా నిలవాలన్నారు. మండలాలు వారిగా సాగునీటి సరఫరా పై ఆరా తీశారు. రైతాంగానికి వ్యవసాయ యాంత్రీకరణ, శ్రీ వరి సాగు విధానాల ద్వారా ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించి దిగుబడులను పెంచాలన్నారు. నారుమల్లు వేసి జూలై మొదటి వారం నుండి వరి నాట్లు పడేలా రైతాంగాన్ని ప్రోత్సహించాలన్నారు. గోదావరి ఏటిగట్లు బలహీనంగా ఉన్నచోట్ల బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోదావరి హెడ్ వర్క్స్ ఈ ఈ కాశీ విశ్వేశ్వరరావు .జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జల వనరుల శాఖ డి ఈ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ విభాగం ఈఈ ఎం వి కిషోర్ ఆర్ అండ్ బి ఈ ఈ బి రాము తదితరులు పాల్గొన్నారు,

## నారా లోకేష్‌ను విమర్శించే

# అర్హత జగన్‌కు లేదు

- జగన్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం
- నగరంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు 120 ట్యాబ్ ల పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, కమిషనర్ బాలాస్వామి
- తల్లికి వందనంపై విమర్శల మీద తీవ్రంగా స్పందించిన దగ్గుపాటి



**అనంతపురం జూన్ 19 నవభూమి** వైసీపీ అధినేత జగన్ రెడ్డి లా మంత్రి నారా లోకేష్ దొంగ డిగ్రీలతోనూ, పదో తరగతిలో కాపీలు కొట్టి రాలేదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంతపురం నగరంలో మెప్మా ఆధ్వర్యంలో ఇవాళ ఆర్పీలకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 720 మంది ఆర్పి లకు ట్యాబ్ లు మంజూరు కాగా అనంతపురం నగరంలో 120 మందికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఈరోజు వారు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది సీఎం చంద్రబాబు వలనేనన్నారు. మెప్మాలో ఆర్పీలు గతంలో అన్ని మాన్యువల్ గా తమ పని చేసేవారని ఇప్పుడు ట్యాబ్ ల ద్వారా డిజిటలైజేషన్ అవుతుందని, పని వేగవంతంగా, సులభంగా మారుతుందన్నారు. ఒక్కో ట్యాబ్ 30 వేల రూపాయల ఖరీదు చేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రతి ఇంట్లో ఒక్క ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మహిళలు కూడా ఎంటర్ ప్రెన్యూర్ గా మారాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు తల్లికి వందనం పథకం ద్వారా ఈరోజు ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా.. అందరికీ 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. అయితే మంత్రి నారా లోకేష్ పిల్లల నుంచి 2వేల తీసుకుంటున్నారంటూ వైసీపీ విమర్శలు చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. జగన్ రెడ్డి చేసినట్టుగా అందరూ చేస్తారనుకోవద్దన్నారు. మంత్రి నారా లోకేష్ ఒక క్రమశిక్షణ కల్గిన కుటుంబం నుంచి వచ్చారని.. ఆయనకు నీలాగా అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదివి.. ఎంతో క్రమ శిక్షణతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. కేవలం పాఠశాల అభివృద్ధి కోసం మాత్రమే 2వేల రూపాయలు తీసుకుంటున్నారని... ఈ పథకం పై విమర్శలు చేస్తే మహిళలే తగిన సమాధానం చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విశ్వజ్యోతి, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, నాగసుధ, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి తొండపునాటి రమేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మోహన్, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, ముస్తాక్, సికిందర్, బండి కాశీ విశ్వనాథ్, రూపనగుడి రవి రాయల్, సుంకన్న, బెస్త పవన్ కుమార్, సరిపుటి శ్రీకాంత్, డాక్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.



# శేష వేణి కుటుంబానికి జనసైనికులు 60,000 ఆర్థిక సాయం



**ఉప్పలగుప్తం-నవభూమి:** విలసవిల్లి గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయి కట్టు బట్టలుతో మిగిలిన సాదు శేషవేణి కుటుంబానికి పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తితో ఉప్పలగుప్తం మండల జనసేన నాయకులు మరియు అమలాపురం పట్టణ జనసేన నాయకులు కలపి 60వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లా శ్రీధర్, కల్వకోలను తాతాజీ,యాళ్ళ నాగసతీష్, ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వర రావు, ఆకుల సూర్యనారాయణ మూర్తి,ఆకుల బుజ్జి, చిక్కం సూర్యమోహన్, కడియం సందీప్, కుంపట్ల రమేష్, బండారు వెంకన్నబాబు,పోలిశెట్టి ఉమ, వాకపల్లి సత్యనారాయణ,నూకల రాజా, అత్తిలి రాము,నల్లా శ్రీహరి,నిమ్మకాయల సాయి,నందుల నాగు, పైబోడి పండు,నందుల ఆదినారాయణ, నందుల బాబి, పోలిశెట్టి సూరిబాబు, కోలా రమేష్,నందుల నాగ శ్రీను మరియు జనసైనికులు పాల్గొన్నారు

# డిఫెన్స్ క్యాంటీన్‌లలో ఉద్యోగాలు మాజీ సైనికులకు మాత్రమే కేటాయించాలి

### రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** డిఫెన్స్ క్యాంటీన్ లలో ఉద్యోగాలు మాజీ సైనికులకు మాత్రమే కేటాయించాలి. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా ద్వారా డిఫెన్స్ క్యాంటీన్ లలో ఉద్యోగాల కోసం 03 జూన్ 2025 వ తేదీన విడుదల కాబడిన నోటిఫికేషన్ లో వివిధ కేటగిరి లకు సూచించిన ఉద్యోగాలను మాజీ సైనికులకు మాత్రమే కేటాయించాలి అని తద్వారా నిరుద్యోగులుగా ఉన్నటువంటి మాజీ సైనికులను అందుకోవటమే కాకుండా మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు కూడా మేలు జరుగుతుంది అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. ఈ విషయమై రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్నం విశ్వేశ్వర రావు లతో కలిసి సికింద్రాబాద్ లోని హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా లోని మిలటరీ ఉన్నతాధికారులు కల్నల్ వెటరన్ రామ్ ప్రకాష్ , అసిస్టెంట్ క్వార్టర్ మాస్టర్ గార్డ్ లెఫ్టినెంట్ కల్నల్ భరద్వాజ్ లను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం తపన పడుతూ, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు మేలు చేసుకొనే దిశగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల తరపున ఇంత దూరం వచ్చి వినతి పత్రాన్ని అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క నూతన రాష్ట్ర కమిటిని అభినందించిన అధికారులు, ఖచ్చితంగా డిఫెన్స్ క్యాంటీన్ లలో ఉద్యోగావకాశాలు అర్హత కలిగిన మాజీ సైనికుల కే కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటాము అని తెలియ జేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రతినిధులతో పాటు సీనియర్ మాజీ సైనికులు సిరివరం సురేంద్ర, సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం చారిత్రక అవసరం.. బిఆర్ గౌస్

**ఒంగోలు, జూన్ 19 (నవభూమి)** దేశానికి ప్రస్తుత నాయకత్వం పరిస్థితుల్లో రాహుల్ గాంధీ ప్రధానిగా అవతరించడం చారిత్రక అవసరమని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ వ్యాఖ్యానించారు. లోక్సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు ఇస్లాంపేట గోరంట్ల మల్టీప్లెక్స్ జంక్షన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రౌఫ్, షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బి.ఆర్. గౌస్ పాల్గొని కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంకితమై ఉన్న నేత. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే సామర్థ్యం ఆయనకే ఉంది. ఈ దేశ ప్రజలందరినీ సమానంగా చూసే వ్యక్తి" అని పేర్కొన్నారు.భారత్ జోడో యాత్ర ద్వారా నాలుగు వేల కిలోమీటర్ల పాటు పాదయాత్ర చేస్తూ ప్రజల మధ్య జీవించి వారి కష్టసుఖాలు తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీ ఒక్కరే అని అన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు వంటి అన్ని వర్గాల గురించి ఆలోచించే నేతగా ఆయనను అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలగలపూడి బుజ్జి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాయపాటి గిడియన్, నాయకులు షేక్ అబ్దుల్ సుభాన్, దండుప్రోలు ప్రసాద్ పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**దెందులూరు జూన్ 19 నవభూమి** పీసీసీ అధ్యక్షురాల వైఎస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాలతో ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో లోకసభ లో ప్రతిపక్ష నాయకుడు, మన ప్రియతమ నేత, జోడో యాత్ర సహసీ యువనేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు జిల్లా అధ్యక్షులు శ్రీ రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యం లో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికీ దిస దశ మార్చిన ఘనత ఇందిరా గాంధీ గారి కుటుంబం అని, రాజీవ్ గాంధీ గారి కృషివల్ల సైన్స్ %ఖుఅం% టెక్నాలజీ లో ఈ రోజు దేశం అగ్రబాగాన నిలిచిందని అలాంటి కుటుంబ నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ప్రస్తుత పరిస్థితులకు సరైన నాయకత్వం అందించగల సమర్దుడైన నాయకుడు అని పొగిడారు,అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, తాళ్లూరి చక్రవర్తి, బ్లాక్ 1 అధ్యక్షులు చక్కగుప్తా, బ్లాక్ 2 అధ్యక్షులు లంకరామ్మోహన్, బాబు ప్రసాద్, వెంకటరమణ, తీడ సత్యనారాయణ, దండుబోయిన చంద్రశేఖర్, కోసూరి చంద్రకాంతమ్మ, వేల్పుల వెంకటేశ్వరరావు %ఎ%. సుబ్బారావు ,కందికుప్ప వెంకటేశ్వరరావు సేవాదళ్ సుబ్బారావు, %నంఅ% మూర్తి పాల్గొన్నారు .

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మాడుగుల జూన్ 20 నవభూమి** : మండలం లోని అన్ని గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతున్నట్లు ఏపీ ఈపీడిసిఎల్ నర్సీపట్నం ఏఈ వీ ఎన్ ఎం అప్పారావు గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ లైన్ మరమ్మతు పనులు , సబ్ స్టేషన్ నిర్వహణ కారణంగా విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. కాబట్టి వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులు అభినందించిన అధికారులు



**బాపట్ల–నవభూమి :** ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఎంపికైన కర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న శంషాధి సుభాన సుశీలను ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంఈఓలు మనోరంజని విజయ శ్రీలు అభినందించారు. అంతర్జాతీయ యోగా డే సన్నాహ కార్యక్రమాల్లో భాగంగా కర్లపాలెం జడ్పీ హైస్కూల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ,ఉపాధ్యాయులు కాగిత ఫ్రాన్సిస్‌ఉ,దయ్ కుమార్,నక్క సంతోష్,శ్రీనివాసరావు,సుబ్బారెడ్డి,వీర జ్యోతి,భవానీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## మా బడి మాకు కావాలి

### విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన



**మర్రిపాడు–నవభూమి:** ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తరుణంలో సుమారు కిలోమీటర్లు దూరంలో పిల్లల్ని తీసుకుపోయి తీసుకురావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు వివరాల్లోకి వెళితే భీమవరం (వడ్డీ పాలెం) లో గత 50 సంవత్సరాలు నుంచి ప్రాథమిక పాఠశాల మా గ్రామం లో ఉంది పూర్వం విద్యార్థులు ఆ బడిలో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నారు కానీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు,నాలుగు తరగతులు విద్యార్థుల్ని నడుమూరుకు పోవాలని స్కూల్ మేడం చెప్పారు కానీ మేము రెక్కాడితే కానీ డొక్కాను పరిస్థితి సుమారు కిలోమీటర్ దూరం పిల్లలను తీసుకుపోవే పరిస్థితి లేదని మాకు మా ఊర్లోనే బడి కావాలని మేము దీని కోసం ఎంత దూరమైనా వెళ్దామని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు మా బడిలో 12 మంది పిల్లలు ఉంటే బడి ఏరేదికి చోటకి ఎందుకు మారుస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు వడ్డీ పాలెం గ్రామం ప్రాథమిక పాఠశాల నందు నిరసన తెలుపుతూ మా బడి మాకు కావాలని అంటున్నారు

## జగనన్నను కలిసిన ప్రవాసాంధ్రులు

**అనంతపురం జూన్ 19 నవభూమి** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, వివిధ దేశాల నుంచి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవాస భారతీయ నేతలు తాడేపల్లిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆలూరు సాంబ శివారెడ్డి ఆధ్వర్యంలో కలిసారు. ప్రవాసాంధ్రులను జగన్మోహన్ రెడ్డికి పరిచయం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి తమ పాత్రను వివరించేందుకు వచ్చిన ప్రవాసాంధ్రుల భావాలు, సూచనలు, ఆకాంక్షలను జగనన్న విన్నారు. పార్టీ పునర్నిర్మాణానికి, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రవాస నాయకుల సహకారం కీలకమని జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ దిశగా పనిచేయాలని సూచనలు ఇచ్చారు. ప్రవాసాంధ్రులు మాట్లాడుతూ "మేము ప్రపంచవ్యాప్తంగా వైఎస్సార్సీపీ అభిప్రాయాలను విస్తరింపజేస్తూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలన్న లక్ష్యంతో సమష్టిగా పని చేస్తున్నాం" అని తెలిపారు. పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని, రానున్న ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్నను చేసుకోవాలన్న సంకల్పంతో, పార్టీని ప్రపంచవ్యాప్తంగా మరింత బలపరుస్తామని ప్రవాసాంధ్రులు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగనన్నను తమకు పరిచయం చేసినందుకు ఎన్ఆర్ఐ కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి వైయస్సార్సీపి ప్రవాసాంధ్ర నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవైస్సార్సీపీ ప్రవాస నేతలు కిషోర్– డల్లాస్, యుఎస్ఏ, మస్తాన్ రెడ్డి–డల్లాస్, యుఎస్ఏ, భరత్–ఫీనిక్స్, యుఎస్ఏ, నాగార్జున – సిడ్నీ, ఆస్ట్రేలియా పాల్గొన్నారు.






# ఉప్పునీరు రాకుండా రైతులను ఆదుకోండి

## ఎమ్మెల్యే ఆనందరావు ఎంపీ హరీష్ వినతులు

**ఉప్పలగుప్తం–నవభూమి:** అమలాపురం నియోజకవర్గం మమ్మిడివరం నియోజకవర్గం రైతులుచిక్కం భీముడు ఆధ్వర్యంలో గౌరవనీయులు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుని ఎంపీ గంటి హరీష్ మాధురిని కలిసిన రైతులు ఉప్పు నీరువల్ల కలిగే నష్టాలను వివరించిన రైతులు మేజర్ డ్రెయిన్ ద్వారా సముద్రపు ఉప్పు నీరు ప్రవహిస్తూ పంట కాలువలను ప్రవహించి తద్వారా పిల్ల కాలువలోకి ప్రవవిస్తూ ఉన్నది ఉప్పు నీరు చేరిన మా పంట భూములు ఒక పంట మాత్రమే పరిమితం చేసినాము ప్రభుత్వం వారు సరైన శాశ్వతం పరిష్కరించకపోతే మేము రెండో పంట కూడా పండించే పరిస్థితి లేదు మా రైతులకు మేలు జరిగే విధంగా శాశ్వత పరిష్కారంగా రెండు మేజర్ డ్రైయిన్ కలిపే ప్రాంతంలో ఆటోమేటిక్ రెగ్యులేటరీ సిస్టం పవర్ లిఫ్టును ఏర్పాటు చేసి ట్రెన్లు పూడిక తీసి మరమ్మత్తులు చేసి గట్లు బలపరిచి ఇసుగ మేటలను తొలగించి మా రైతుల అందరం ముంపు బారిన పడకుండా మరి ముఖ్యంగా ఉప్పునీటి బారిన పడకుండా శాశ్వత పరిష్కారం చూపి మా రైతులు రెండు పంటలు పట్టించుకునేందుకు దోహదపడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రైతులు విన్నవించుకున్నారు అయితే కాలువకు నీరు రాకుండానే ఉప్పునీరు ప్రవసిస్తుంది కాబట్టి మేము ఒక పది రోజుల్లో ఆకుమడు నాటు కోవాలన్న ఈ కాలవల ద్వారా ఉప్పునీరు తొలగించి మార్గం సుఫాలని రైతులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లాల సంయుక్త కార్యదర్శి చిక్కం బీముడు నీటి సంఘం అధ్యక్షులు,మోటూరి రవి శంకర్, చిక్కం పెదబాబు చిక్కం పెద్దబ్బులు, నీటి సంఘం అధ్యక్షులు నల్ల సత్యనారాయణ, అడబాల సత్యనారాయణ, చిక్కాల సతీష్, పేయ్యల దుర్గారావు, గొల్లకోటిసత్తిరాజు, ఉప్పలగుప్తం గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం వెంకటకృష్ణ నాగులపల్లిరాజు,రవణం మధు, నీటి సంఘం డైరెక్టర్ నాగులపల్లి ఆఫీస్, తాళ్లలలితా రవికుమార్ గని శెట్టి లలితా శ్రీనివాస్ ,అర్లపల్లి దుర్గ తూము రమేష్ ఆకేటి వెంకన్న గొల్లకోటి వెంకటేష్, కోడి శివ బిక్కిన ఏసు సలాది తాతారావు లక్కీ ఆకుల మారిశెట్టి రమేష్ పెయ్యిల చిట్టి బాబు ఆకేటి సత్తిబాబు సలాది గణపతి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు





## ఘనంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి జన్మదిన వేడుకలు



**దెందులూరు జూన్ 19 నవభూమి:** రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి సాన సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలు గురువారం సానా సతీష్ బాబు ఫౌండేషన్ సభ్యులు జిల్లా బీసీ నాయకులు మారగాని చంద్ర కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తొలుత ఆయుష్ హోమం మృత్యుంజయ హోమం నిర్వహించారు మారగాని చంద్ర కిరణ్ లక్ష్మీ కుమారి దంపతులు, రాజనాల సాయి కిరణ్ కుమార్, రాజ్యలక్ష్మి దంపతులు హోమం నిర్వహించారు, అనంతరం అన్న సమారాధనను నిర్వహించారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు సానా సతీష్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు, కార్యక్రమంలో ఆ డివిజన్ కార్పొరేటర్ జున్నూరు నరసింహారావు, టిడిపి నాయకులు నాగులపల్లి గంగాధర్ రావు ,మేకల సీతారామయ్య, నందు, శంక భత్తుల నాగరాజు, వెంపల అనిల్, గుండు శివాజీ, ప్రవీణ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమమే టిడిపి ధ్యేయం

- తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రక్రియ మానుకోండి
- వైసీపీ నేతలపై టీడీపీ నేతల ఆగ్రహం



**ఆత్మకూరు నవభూమి జూన్ 19** రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రభుత్వంపై కొందరు వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొని విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఖజానా ఖాళీగా ఉన్న ఆర్థిక వనరులను సమకూరుస్తూ ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఇది హర్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా ప్రజలకు చేస్తూ ప్రజా ఆమోదంతో కూటమినేతల సహకారంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని తెలిపారు. ఇది చూడలేని వైసిపి పార్టీ నేతలు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లి ప్రక్రియను మానుకోవాలని వారు హితవు పలికారు.. ఐదేళ్లపాటు ప్రజలను మోసం చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇష్టం వచ్చినంత దోచుకొని ప్రజల వ్యతిరేకతతో ఓడిపోయి ప్రతిపక్ష హోదా కూడా లేని ఆ పార్టీ నేతలు మాట్లాడడం ఎంతవరకు సబబు అన్నారు. అనవసరపు నిందలు అర్థంపర్థం లేని మాటలు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.. మాపై బురద జల్లే ముందు మీకు అంటుకున్న బురదను తుడుచుకోవాలని సూచించారు.. మీరు మాపై నిందలు వేసే సమయంలో తిరిగి మా నుండి కూడా మీపై ఆరోపణల యుద్ధం కొనసాగిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్ర రెడ్డి, రూరల్ అధ్యక్షులు పెంచలచౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్, ఆత్మకూరు ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, వెంకటయ్య, సాగర్, సత్యం, మస్తాన్ నాయుడు, జయాకర్, వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు..

## పొగాకు రైతుల కోసం సీఎం చారిత్రాత్మక నిర్ణయం







**పర్చూరు, జూన్ 19 (నవభూమి):** పొగాకు రైతులకు ఊరటనిచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బ్లాక్ బర్లీ (నల్ల బర్లీ) పొగాకు పంటను నేరుగా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన బ్లాక్ బర్లీ కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం ప్రారంభించారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "రైతులు భయపడాల్సిన అవసరం లేదు. నల్ల బర్లీ పంటను చివరి ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్న విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్‌గా తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు" అన్నారు. ప్రస్తుతం హెచ్‌డీఆర్, హెచ్‌డీఎం రకాల బ్లాక్ బర్లీకి క్వింటాలుకు రూ. 12,000, హెచ్‌డీఎక్స్ రకం బ్లాక్ బర్లీకి రూ. 6,000 ధరలు నిర్ణయించామని మంత్రి వివరించారు. మొత్తం 20 మిలియన్ కేజీల పొగాకును కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు తేమ శాతం 20% లోపే ఉండే విధంగా పొగాకును తీసుకురావాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా సాగుతుందని, ప్రతి రైతు పేరు నమోదు చేసుకుని వచ్చిన తేదీకే మాత్రమే విక్రయించవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం పర్చూరు వై జంక్షన్ వద్ద మంత్రికి గ్రామీణ రైతులు ట్రాక్టర్లతో ఘన స్వాగతం పలికారు. సుమారు 200 ట్రాక్టర్లు పాల్గొన్న ర్యాలీలో మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతుల్లో ఆనందం కలిగించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీ నిధులు కేటాయించి ముందడుగు వేసిందని వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. రైతులు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు. పొగాకు సాగులో కంపెనీల ఒత్తిడి కంటే ప్రభుత్వ సూచనల ప్రకారం సాగు చేయడం వలన భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్క్‌ఫెడ్ ఎండి మంజీర్ జిలానీ సమాన్, పలు ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం

### ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్




**దెందులూరు జూన్ 19 నవభూమి** నాలుగు రోజులు ఆలస్యం అవుతుందేమో కానీ సూపర్ సిక్స్ అమలు కచ్చితంగా జరుగుతుందని దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ సరఫరా చేసిన పుస్తకాలు, బ్యాగ్స్, షూ తదితర వాటిని సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను గురువారం దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ హెచ్ ఎ శర్మలతో కలిసి పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కొవ్వలి పాఠశాలను తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోనప్పటికీ ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం అమలు చేయడంతో పాటు ఇతర పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. అందరి కృషి ఫలితంగా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్య ధోరణి అసమర్థత కారణంగా రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని సమాజం ఎప్పటికీ మర్చిపోలేదన్నారు. ప్రస్తుత విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలు, బ్యాగ్స్, ఇతర వస్తువుల నాణ్యతను గతంలో సరఫరా చేసిన వస్తువులను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, కొవ్వలి గ్రామ పార్టీ అధ్యక్షులు బగాతి చిన్నారావు, ఎస్ఎంసి చైర్మన్ బీదా గణేష్ కుమార్, దెందులూరు మండలం విద్యాశాఖ అధికారులు ఏబీఎన్ వి ప్రసాద్, కే అన్నమ్మ, ఎంపీడీవో శ్రీదేవి, తాసిల్దార్ సుమతి, గోదావరి కాలువ చైర్మన్ వెలమాటి రామచంద్ర ప్రసాద్, సాగునీటి సంఘం అధ్యక్షులు నెరసు రమణ, సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు వెలమాటి అనిల్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు కసుకుర్తి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, గారపాటి కొండయ్య చౌదరి, కసుకుర్తి రామకృష్ణ, గద్దె అమరేశ్వరరావు, బాచిబాబు, ,సంపంగి వేణుగోపాలతిలక్, బొల్లె రాము, కూటమి నాయకులు, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లు వద్దంటూ బంద్‌కు పిలుపు ఇచ్చిన ప్రజా సంఘాలు

**గుడివాడ–నవభూమి:**–స్మార్ట్ మీటరులు బిగించటం అపకపోతే జులై 9న అవసరమైతే జిల్లా బంద్ పిలుపు ఇవ్వటానికి కూడా వెనుకాడము... నైజాం పేటలో ప్రజాసంఘాల అభివృద్ధి కమిటీల సమన్వయ కమిటీ నాయకులు సయ్యద్ నూరిన్నిసా,ఎండి నజ్మా, షైక్ జైబున్నిసా, ఎండి షమీమ్ ధర్నాలో హెచ్చరించారు.. స్థానిక నైజాం పేట జండాల సెంటర్లో జరిగిన ధర్నాలో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు సయ్యద్ నూరున్నిసా మాట్లాడుతూ ఆదాని ని కాపాడటానికి రాష్ట్ర ప్రజలను బలి పశువులు చేయటానికి స్మార్ట్ మీటర్లను ఒక్క ఆయుధంగా వాడుకొంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. జిల్లా సదస్సు జరపాలని, స్థానిక వ్యాపార వాణిద్య వర్గాలను ఉద్యోగ కార్మిక ,గ్రామాలలోని రైతులను కూలీలను కలుపుకొని భారీ సదస్సు జరపాలని, కరపత్రాలు వేసి పంచాలని పెద్దఎత్తున ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట నాయకులు షైక్ కరిముల్లా, షైక్ అక్బర్,రఫీవుల్లా, డి.మున్నా, షైక్ షాహీనా ,మసూద్ బాషా,షైక్ జరీనా,జరీనా బేగం హిమబిందు,కె.వి.నాంచారమ్మ,అనూష రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం: ఎమ్మెల్యే రాము



**గుడివాడ–నవభూమి:**–టీడీపీ కార్యకర్తలు మా కుటుంబ సభ్యులేనని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికోసం ప్రత్యేక సంక్షేమ నిధి టీడీపీ ఏర్పాటు చేసింద న్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అరిపిరాల గ్రామానికి చెందిన నరసింహారావు కుటుంబానికి పార్టీ బీమా ద్వారా ?5 లక్షలు అందాయి. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రామును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల భద్రత కోసం బీమా పథకాన్ని టీడీపీ ఏర్పాటు చేసిందని, ప్రతి ఏడాది ప్రీమియం ఖర్చు పార్టీ భాధ్యతగా తీసుకుంటుందన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాము భరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన వెనిగండ్ల రాము, నరసింహారావుకు వైద్యం అందించడంలో సహకరించారని భార్య ప్రభావతి తెలిపారు. కష్టకాలంలో అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు గారు మంత్రి నారా లోకేష్ గారు, ఎమ్మెల్యే రాములకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
శుక్రవారం
20 జూన్ 2025

# నేడు తెలుగు రాష్ట్రాల్లో నక్సల్స్ బంద్

**కొత్తగూడెం-నవభూమి:** మావోయిస్టు నేతలు నంబాల కేశవరావు, సుధాకర్, భాస్కర్ ఎన్‌కౌంటర్లను నిరసిస్తూ తెలంగాణ మావోయిస్టు పార్టీ శుక్రవారం తెలుగు రాష్ట్రాల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు కొద్దిరోజుల క్రితమే జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఛత్తీసగఢ్-ఏపీ సరిహద్దుల్లో కేంద్ర బలగాలు పహారా కాస్తున్నాయి. మరోవైపు.. మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది దళసభ్యులు గురువారం భద్రాద్రికొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజ్ ఎదుట లొంగిపోయారు.
ఎస్పీ తక్షణ సహాయం కింద వారికి రూ.25 వేల చొప్పున నగదును అందజేశారు. కాగా, ఏపీలో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన భూపాలపల్లి జిల్లా వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి మృతదేహం కోసం కుటుంబ సభ్యులు ఏపీలోని రంపచోడవరం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. గురువారం రవి మృతదేహాన్ని చూపించకపోవడంతో కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు గురువారం సాయంత్రం రవి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు చూపించి పోస్టుమార్టానికి తరలించినట్లు సమాచారం. శుక్రవారం ఉదయం వెలిశాలలో రవి అంత్యక్రియలు నిర్వహించే అవకాశం ఉంది.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అమలాపురం జూన్19. నవభూమి:** ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి గ్రామంలో. గురువారం హరి మనోవికాస కేంద్రం లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా. నిర్వహించారు అనంతరం పిల్లలకు పాలు బిస్కెట్లు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. . ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలు రాహుల్ గాంధీ నీ ప్రధానిగా చూడటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన నాయకత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మంచి రోజులు రావాలంటే రాహుల్ ప్రధాని అవ్వాలని ఆయన కుటుంబం దేశం కోసం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో. పిసిసి నాయకులు కొత్తూరు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి వంటెద్దు బాబి, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల ప్రసాద్, వస్కా బాబు, మండల అధ్యక్షులు పోలిశెట్టి హరిబాబు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, మహిళా నాయకురాలు మహబూబ్ షకిలా, సీనియర్ నాయకులు జోగి అర్జునరావు, మొల్లేటి వెంకటేశ్వరరావు, పులుసుగంటి ప్రకాష్,అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

## నగరంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మామిడికుదురు. జూన్19. నవభూమి.** మామిడికుదురు మండలం నగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ . జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ దేశం ప్రజల కోసం ప్రాణాలర్పించిన కాంగ్రెస్ కుటుంబమని అటువంటి కుటుంబం నుంచి మరల రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా చూడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ. మండల వైస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు. అంబాజీపేట మండల ప్రెసిడెంట్ దొమ్మేటి వినోద్ కుమార్.. జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్వరరావు.. కొండేటి వెంకటేశ్వరరావు వానరాశి దొరబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీకి 1,400 కొత్త బస్సులు

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**విశాఖపట్నం-నవభూమి:** ఏపీఎస ఆర్టీసీకి 1,400 కొత్త బస్సులు సమకూర్చామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. విశాఖలోని ద్వారకా బస్‌స్టేషన్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన రవాణా సేవలను అందించేందుకు అధిక సంఖ్యలో బస్సులను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. విశాఖకు కేటాయించిన 100 ఎలక్ట్రిక్ బస్సుల్లో 50 సింహపురి (సింహాచలం) డిపోకు, మరో 50 బస్సులు గాజువాక డిపోకు కేటాయించనున్నట్టు చెప్పారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల వల్ల అక్రమ రవాణాకు అడ్డుకట్టపడుతుందన్నారు.

## అంగన్వాడీల్లో జూలై 1 నుంచి ఫేస్ రికగ్నిషన్

**అమరావతి-నవభూమి:** జూలై 1వ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీకి లబ్ధిదారుల ఫేషియల్ రికగ్నిషన్ తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పోషణ ట్రాకర్‌లో ఫేస్ రికగ్నిషన్ ఆధారిత సేవల అమలుకు కేంద్రం చర్యలు తీసుకుంది. ఈ నెల 30 నుంచి లబ్ధిదారుల ప్రొఫైల్‌లో ఫేస్ అథెంటికేషన్ ఫీచర్ అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది. దీంతో ఇకపై పౌష్టికాహారం(టీహెచ్ఆర్) పంపిణీ సమయంలో ఎఫ్ఆర్ఎస్ (ఫోటో క్యాప్చరింగ్, ఈ-కేవైసీ) తప్పనిసరికానుంది. ఈమేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులకు కేంద్ర మహిళా,శిశు సంక్షేమశాఖ ఆదేశాలు జారీ చేసింది.

## మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోళ్లు

**పర్చూరు-నవభూమి:** గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల ప్రభుత్వం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. అయినప్పటికీ బర్లీ పొగాకు రైతులను ఆదుకోవడానికి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించాం' అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. బాపట్ల జిల్లా పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. తొలుత స్థానిక వైజంక్షన్ నుంచి ప్రధాన కూడలి వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

### అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని లోటుపాట్లు లేకుండా

# సజావుగా నిర్వహించాలి



**మచిలీపట్నం-నవభూమి:** జిల్లాలోని 4,470 ప్రదేశాలలో ఈనెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని తన చాంబర్ నుండి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో జూమ్ సమావేశం నిర్వహించి యోగాంధ్ర, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, తల్లికి వందనం కార్యక్రమాలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు చేసుకునే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లందరికీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారన్నారు. ఆ ప్రకారం జిల్లాలోని 4,470 ప్రదేశాలలో ఈనెల 21వ తేదీన ప్రభుత్వం నిర్దేశించిన యోగా ప్రోటోకాల్ ను నిర్వహించాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో యోగా కార్యక్రమం తప్పనిసరిగా జరగాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న పౌరులందరూ పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. తాడిగడప, ఉయ్యూరు మున్సిపాలిటీలలో, బంటుమిల్లి, మొవ్వ, నాగాయలంక మండలాల్లో శిక్షణా తరగతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. బంటుమిల్లి, నాగాయలంక, నందివాడ, తోట్లవల్లేరు పమిడిముక్కల మండలాల్లో వేదిక నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాస్థాయి యోగా కార్యక్రమాన్ని ఉయ్యూరులోని విశ్వశాంతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని అక్కడ అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కూడా అదే రోజు నిర్వహించాల్సి ఉన్నందున యోగా కార్యక్రమం పూర్తయ్యాక వేదిక పరిసరాలు అంతా కూడా పరిశుభ్రం చేయాలని, మొక్కలను నాటాలని, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించాలని, స్వచ్ఛ ఆంధ్ర ఎఆరోగ్య అంశాలపై సందేశాలు ఇవ్వాలని సూచించారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి జిల్లాలో ఇంకనూ తల్లులు చనిపోయిన కేసులు 409 పెండింగ్లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా తాడిగడప, పెడన మున్సిపాలిటీలలో కృత్తివెన్ను మండలంలో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛ ఆంధ్రపై ముఖ్యంగా యోగ చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని, ప్లాస్టిక్ రహిత వస్తువులను వాడాలన్నారు. జిల్లాలో స్వర్ణాంధ్ర ఎస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ కొందరు అధికారులు సరిగా ఫోటోలు అప్లోడ్ చేయడం లేదన్నారు. ఈసారి అలా జరగకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలన్నారు. గుర్తించిన యోగ నిర్వహణ ప్రదేశాల వద్ద వేదిక, కార్పెట్, పి ఏ సిస్టం, బ్యానర్లు సిద్ధం చేసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రథమ చికిత్స కోసం వైద్య శిబిరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. యోగా కార్యక్రమం నిర్వహించిన తర్వాత అందుకు సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా చాలామంది ఒకరు ఇద్దరు యోగ చేస్తున్న ఫోటోలను అప్లోడ్ చేస్తున్నారని అలా కాకుండా యోగాలో పాల్గొన్న వారందరి ఫోటో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ జూమ్ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డీఈవో పివిజే రామారావు, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా సమన్వయకర్త రవికాంత్ తదితర జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డి ఎల్ డి వో లు, మండల ప్రత్యేక అధికారులు, ఈవోపీఆర్డీలు పాల్గొన్నారు

### అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం

# ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

- ప్రతి వెన్యూలో ఖచ్చితంగా యోగా కార్యక్రమం జరగాలి
- రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లాను ముందంజలో నిలపాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, జూన్ 19 నవభూమి** ఈనెల 21వతేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం అన్ని రకాల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, సిఎస్ఓలు, మండల విద్యాశాఖ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, ఎడ్యుకేషన్ సెక్రెటరీలు, ఇతర మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని పిటిసి గ్రౌండ్ లో యోగాంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో దాదాపు 5 వేల మంది పాల్గొని యోగా చేయడం జరుగుతుందని, అందరికీ సర్టిఫికెట్స్ అందించాలని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమం కోసం నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. గురువారం ఉదయం సచివాలయం స్థాయిలో ఉన్న వెన్యూలలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దారులు యోగా కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పామని, కొంతమంది ఇందులో పాల్గొనలేదని, శుక్రవారం ప్రతి ఒక్కరూ యోగా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రతి వెన్యూలో ఖచ్చితంగా యోగా కార్యక్రమం జరగాలని, ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. సిటిజెన్స్ - ట్రైనర్స్ మ్యాపింగ్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని, శుక్రవారం మెగా మాస్ డెమోనిస్ట్రేషన్ అన్నిచోట్ల చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్లను వెంటనే యాక్టివేట్ చేయాలని ఆదేశించారు. యోగా కార్యక్రమం అనంతరం సచివాలయ స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్లు డేటా ఎంట్రీ ఖచ్చితంగా చేయాలని, ఇప్పటికే పూర్తయిన కాంపిటీషన్స్ కి సంబంధించి సర్టిఫికెట్లను అందజేయాలన్నారు. వెన్యూలో ఒకరోజు యోగాలో పాల్గొన్న వారికి పార్టిసిపేట్ సర్టిఫికెట్ అందించాలని, మూడవరోజు పాల్గొంటే సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ జనరేట్ చేయాలని, పెండింగ్ లేకుండా సర్టిఫికెట్ అందించడం పూర్తి చేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా తీసుకొని ప్రధానమంత్రిని ఆహ్వానించి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారన్నారు. యోగా చేయడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు. రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమం ఎక్కువగా జరగాలని, రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా సవాలుగా తీసుకొని కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. శుక్రవారం రిజిస్ట్రేషన్ చేసుకున్న అందరూ యోగా చేయాలని, వారికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు. శుక్రవారం సచివాలయ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మీ సచివాలయ పరిధిలో ఉన్న అన్ని విద్యాసంస్థలైన పాఠశాలలు, ఇంటర్ కళాశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యంతో సమావేశం పెట్టుకొని మీ సంస్థ యోగా చేయడానికి రిజిస్ట్రేషన్ అయి ఉంది, వెన్యూ ఇన్చార్జిలు ఉండాలని, అందరు పిల్లలు రిజిస్ట్రేషన్స్ చేసుకోవాలని, రేపు మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 గంటల వరకు యోగా డెమానిస్ట్రేషన్స్ చేయాలని, ఎల్లుండి ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా జరగాలని వారికి తెలియజేయాలని ఆదేశించారు. ప్రతి విద్యా సంస్థలలో యోగా ఖచ్చితంగా జరగాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమం పూర్తయ్యాక అన్ని వెన్యూ ప్రాంతాలను శుభ్రం చేయాలని, ఇందుకోసం శానిటేషన్ సెక్రటరీలను నియమించాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, డిఆర్డీఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, లాల్యానాయక్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నియామకాలకు దరఖాస్తుల గడువు పెంపు

**అమరావతి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగించినట్టు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 5న జారీ చేసిన నోటిఫికేషన్‌లో విద్యార్హతలను పోస్టు గ్రాడ్యుయేషన్‌గా సూచించామని, దానిని గ్రాడ్యుయేషన్‌కు సడలిస్తున్నామని శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు https://wdcw.ap.gov.in% వెబ్‌సైట్ చూడాలని సూచించారు.

## తగ్గిన వర్షాలు.. రాష్ట్రంలో లోటు వర్షపాతం

**విశాఖపట్నం-నవభూమి:** రాష్ట్రంలో గడచిన వారం, పది రోజుల నుంచి వర్షాలు తగ్గాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించినప్పటికీ తర్వాత మందగించాయి. నాలుగు రోజుల క్రితం మరోసారి చురుగ్గా మారి తూర్పు భారతం వైపు పయనించినా రాష్ట్రంలో పెద్దగా వర్షాలు కురవలేదు. రుతుపవనాల్లో మందగమనం కొనసాగుతోందని వాతావరణ నిపుణులు విశ్లేషించారు. గురువారం జంగమహేశ్వరపురంలో 40.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న 24 గంటల్లో ఎండ తీవ్రత ఉంటుందని, అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల ఒకటో తేదీ నుంచి గురువారం వరకు రాష్ట్రంలో 48.7 మి.మీ.కుగాను 34.4 మి.మీ. వర్షపాతం(సాధారణం కంటే 29 శాతం తక్కువ) నమోదైంది.
ప్రస్తుతం జార్కండ్ పరిసరాల్లో ఉన్న తీవ్ర అల్పపీడనం ఒకటి, రెండు రోజుల్లో బలహీనపడుతుందని, ఆ తరువాత ఈనెల 26వ తేదీకల్లా బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్‌కు ఆనుకుని ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించే అవకాశం ఉందని, దీని ప్రభావంతో 27వ తేదీకల్లా అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడుతుందని అంచనా వేశారు. దీంతో రుతుపవనాలు మరోసారి చురుగ్గా మారే క్రమంలో రాష్ట్రంలో వర్షాలకు అవకాశం ఉందని వివరించారు.

## మా ఆఫీసులపై దాడి చేసినవారి మీద పోలీసులు కేసులు పెట్టడం లేదు

**అమరావతి-నవభూమి:** సాక్షి కార్యాలయాలపై దాడి ఘటనలో తాము ఫిర్యాదులు చేసినా పోలీసులు కేసు నమోదు చేయడం లేదంటూ జగతి పబ్లికేషన్స్ లిమిటెడ్ డైరెక్టర్ బి.రాణిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారణ జరిపింది. ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ.. వ్యాజ్యానికి విచారణార్హత లేదన్నారు. పోలీసులు కేసు నమోదు చేయకుంటే మేజిస్ట్రేట్ వద్ద ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేసుకోవాలని.. హైకోర్టులో పిటిషన్ వేయడానికి వీల్లేదన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది మహేశ్వరరెడ్డి వాదనలు వినిపిస్తూ తమ కార్యాలయాలపై దాడులను నిరోధించడంలో అధికారులు విఫలమయ్యారని, జరిగిన నష్టానికి పరిహారం చెల్లించేలా అధికారులను ఆదేశించాలని కోరారు. న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్.. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించారు. విచారణను జూలై 22కి వాయిదా వేశారు.

## మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోళ్లు

**పర్చూరు-నవభూమి:** గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల ప్రభుత్వం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. అయినప్పటికీ బర్లీ పొగాకు రైతులను ఆదుకోవడానికి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించాం' అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. బాపట్ల జిల్లా పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. తొలుత స్థానిక వైజంక్షన్ నుంచి ప్రధాన కూడలి వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి మంత్రి ట్రాక్టర్ నడుపుతూ ప్రజలకు అభివాదం చేశారు. నల్లబర్లీ రైతులతో మాట్లాడారు. హెచ్‌డీఆర్, హెచ్‌డీఎం రకం పొగాకు క్వింటా రూ.12వేలు, హెచ్‌డీఎక్స్ రకం క్వింటా రూ.6వేల చొప్పున మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు.
కేంద్రం వాటా ఎప్పుడు జమ చేస్తే అప్పుడే రాష్ట్రం వాటా విడుదల చేసి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామన్నారు. కాగా, దుర్మార్గులకు సంతాపాలు తెలిపే పేరిట రోడ్డుమీద పడి శాంతిభద్రతల సమస్యలు సృష్టించాలని వైసీపీ కుట్ర చేస్తోందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



# సినిమాల్లోలాగా బయటా చంపేస్తారా

## సీఎం చంద్రబాబు

**అమరావతి-నవభూమి:** జగన్‌లాంటి మానసిక స్థితి ఉన్న వ్యక్తులతోనే ముప్పు అని, వారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన గురువారమిక్కడ విలేకరులతో మాట్లాడుతూ జగన్ తీరుపై మండిపడ్డారు. రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు ఉన్నాయన్నారు. ప్రపంచం గర్వించేలా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా డేను పక్కదారి పట్టించేలా రాష్ట్రంలో అలజడుల సృష్టికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "జగన్ పరామర్శల పేరుతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారు. ఇష్టానుసారంగా భయోత్పాతం సృష్టిస్తామంటే కుదరదు. అలాంటి వారి పట్ల చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఒకప్పుడు నేరగాళ్లను కలవాలంటే రాజకీయ నాయకులు భయపడేవాళ్లు. ఇప్పుడు వారితోనే కలిసి రాజకీయం చేస్తున్నారు. చంపేయండి.. పొడిచేయండి.. నరికేయండి.. రప్పా రప్పా నరికేస్తాం.. వార్ డిక్లేర్డ్.. అంటూ ప్లకార్డులు ప్రదర్శించడం.. వంటి పోకడలు ఎప్పుడైనా చూశామా? దేశంలోని ఏ రాజకీయ నాయకుడికీ, రాజకీయ పార్టీకీ ఈ తరహా పోకడలు లేవు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరం." అని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు."ంజాయి బ్యాచ్.. బెట్టింగ్ బ్యాచ్.. రౌడీయిజం చేసేవారికి విగ్రహాలు పెట్టడం అనేది కొత్త సంస్కృతి. వైసీపీ వాళ్లు ఇలాంటి విధానాలు తీసుకొస్తున్నారు. రౌడీయిజం చేసేవారు హీరోలు.. శాంతిభద్రతలను పరిరక్షించేవారు హీరోలు కాదనే సంస్కృతి తీసుకొస్తున్నారు. ఇది సమాజానికి చాలా ప్రమాదకరం. వైసీపీ హయాం లో గంజాయి బ్యాచ్‌లను పెంచి పోషించారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి ఉత్పత్తిపై ఉక్కుపాదం మోపాం. ఎవరైనా సాగు చేస్తుంటే మక్కెలిరగగొడుతున్నాం. ఈగల్ టీంలను పెట్టి గంజాయి బ్యాచ్‌లను లేకుండా చేస్తున్నాం. వెధవ పనులు చేయబట్టే ప్రజలు 11 సీట్లు కట్టబెట్టి జగన్‌కు బుద్ధి చెప్పారు.""వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో మమ్మల్ని పోలీసులు అడ్డుకుంటే ఇలాగే వ్యవహరించామా? జగన్ సత్తెనపల్లి పర్యటన సందర్భంగా... ఇరుకు సందుల్లో ఎక్కువ మంది వెళ్లలేరని, వంద మందికి పోలీసులు అనుమతి ఇచ్చారు. దానిని భేఖాతరు చేసి దౌర్జన్యపూరితంగా వెళ్లి అక్కడ మీటింగ్‌లు పెట్టడమే కాకుండా తొక్కిసలాటకు కారణమయ్యారు. పైగా చట్టమంటే లెక్కలేనితనంగా పోలీసులను తిట్టారు. ఇలాంటివి ఎక్కడైనా జరుగుతాయా? రాజకీయ నాయకుడు అంటే ఓ హుందాతనం ఉండాలి. అది లేకుండా ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే ప్రజలు హర్షించరు. పరామర్శలకు వెళుతుంటే మేమేమీ అడ్డుకోవడం లేదు.. వారు ఇష్టమొచ్చినట్లు చేసి, గొడవలు సృష్టించి తిరిగి ప్రభుత్వాన్నే తప్పుబడుతున్నారు. పద్ధతి లేకుండా చట్టాన్ని ఉల్లంఘించేవారిని ఏమనాలి? పరామర్శ యాత్రల్లో వారుచేసే అరాచకాన్ని అడ్డుకుంటే.. మమ్మల్ని చూసి భయపడుతున్నారు అని అంటున్నారు. నాలుగేళ్ల తర్వాత కదా ఆయనను చూసి భయపడాల్సింది.""జగన్ లాంటివారు రోడ్డుమీదకు వస్తే మున్ముందు ఇంకా భయంకరమైన పరిస్థితులు వస్తాయి. అధికారం కోసం ఇంకా భయంకరంగా వ్యవహరిస్తారు. పొదిలిలో 40 వేల మందితో పొగాకు రైతుల పరామర్శకు ఎలావెళతారు?. అంతమందిని ఎందుకు సమీకరించారు? ప్రశ్నించారు.